## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



బాధితుడికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, జనవరి 17 : అయిజ మండలం బింగిదొడ్డి గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి సీఎంఆర్‌ఎఫ్ కింద రూ. 28,500 చెక్కులను ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రెడ్డి, నాగేశ్, శేఖర్, అనిల్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయాలి



మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

- కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 17 : జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గద్వాల, అయిజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీలకు మంజూరైన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో చేపడుతున్న అమృత్ 2.0పథకం కింద చేపట్టిన స్టోరేజ్ రిజర్వాయర్, నీటిసరఫరా పైప్ లైన్ పనులు పూర్తి చేయాలన్నారు.15వ ఫైనాన్స్, సీఎం అష్యూరెన్స్‌ఫండ్, జనరల్‌ఫండ్ ఇతర మున్సిపల్ నిధులతో ఇప్పటికే చేపట్టిన పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పథకం కింద మంజూరైన పనులు పూర్తి చేయాలన్నారు. మిగిలిన నిర్మాణ పనుల శంకుస్థాపన కోసం సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. గద్వాల ఆడిటోరియం పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైన్‌లు కమ్యూనిటీ హాల్ వంటి పనులను పూర్తి చేయాలన్నారు. జనరల్ ఫండ్ ద్వారా మున్సిపల్ సిబ్బంది వేతనాలు, ఎలక్ట్రిసిటీ చార్జీలను వారం రోజుల్లో చెల్లించాలన్నారు. సీఎం అస్యూరెన్స్ మిగులు నిధులతో సమ్మర్ వాటర్ ప్లాన్ కింద వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పనులు చేపట్టాలన్నారు. స్వచ్ఛ భారత్ నిధులతో అవసరమైన పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పారదర్శకంగా రెండు రోజుల్లో పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ ఈఈ విజయ్‌భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు రైతుభరోసా అందొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గట్టు, జనవరి 17 : అనర్హులకు రైతుభరోసా అందొద్దని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు. మండల కాంప్లెక్స్ సమావేశపు హాల్‌లో రెవెన్యూ, వ్యవసాయాధికారులతో రైతుభరోసాపై ఆయన ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాలా భూములు, సోలార్, కోళ్లఫాంలు, గోదాంలు, పరిశ్రమలు, లేఅవుట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఇలాంటివి ఉంటే వీటన్నింటినీ యోగ్యం కాని భూములుగా గుర్తించాలన్నారు. రైతుభరోసాలో వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపులో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అర్హులైన రైతుల గుర్తింపులో పారదర్శకతను పాటించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కరుణాకర్, మండల వ్యవసాయాధికారి హనుమంతురెడ్డి, ఆర్ఐలు రాజు, కృష్ణ, ఏఈవోలు పాల్గొన్నారు.

## జింకను కాపాడిన శివస్వాములు



సల్కలాపూర్‌లో జింకను కాపాడిన శివస్వాములు

ఖిల్లాఘణపురం, జనవరి 17 : మండలంలోని సల్కలాపూర్ గ్రామ శివారులో కుక్కల దాడి నుంచి శివస్వాములు జింకను కాపాడిన ఘటన చోటుచేసుకున్నది. శుక్రవారం ఉదయం గ్రామ శివారులోకి వచ్చిన జింకపై కొన్ని కుక్కలు దాడి చేస్తుండగా చూసిన శివస్వాములు వెంటనే వాటి నుంచి జింకను కాపాడారు. అనంతరం ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చి జింకను అప్పగించినట్లు శివస్వాములు తెలిపారు. జింకను కాపాడిన శివస్వాములను పలువురు ప్రశంసించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

LIC
We are Hiring
ప్రభుత్వరంగ సంస్థ అయిన LIC సంస్థలో
LIC సంస్థ నుండి
కెరియర్ ఏజెంట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము
అర్హత: 10th పాస్
స్టైఫండ్: నెలకు 7,000+ ఆకర్షణీయమైన కమీషన్
సదుపాయాలు: మెడిక్లెమ్, గ్రాట్యూటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ & ఇతర సదుపాయాలు
వయస్సు: 21 సం. లు నిండి ఉండాలి.
Cell: 7337069988, 9440238948

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



రాయినిపేటలో అధికారుల పర్యవేక్షణలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

మదనాపురం, జనవరి 17 : రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వతేదీన అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మదనాపురం తాసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా అమలు కోసం మండలంలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయేతర భూములను గుర్తించే ప్రక్రియ చేపట్టిన వ్యవసాయ అధికారులకు తాసీల్దార్, ఏవోలు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తు పర్యవేక్షించాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులతో పంచాయతీ కార్యదర్శులు అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలోని ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, వారి పేరుపై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పరిశీలించాలని సూచించారు. సమావేశంలో ప్రత్యేకాధికారి మల్లికార్జున, తాసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జనవరి 17 : మండలంలోని రాయినిపేట గ్రామంలో శుక్రవారం కలెక్టర్ ఆదర్శ్ సురభి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా సర్వే ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం, కొత్త రేషన్ కార్డులు మంజూరు కోసం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసిన సర్వే ఆధారంగా తయారు చేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని ఆదేశించారు. ఆయా మండల, గ్రామాల్లో అద్దెకు ఉంటున్న వారి వివరాలు నిజమేనా, కాదా అని గుర్తించాలని సూచించారు. సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు.

### అధికారులకు ప్రజలు సహకరించాలి

ఆత్మకూరు, జనవరి 17: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని మూలమల్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలు కుటుంబాలతో మాట్లాడారు. పారదర్శకంగా సర్వే నిర్వహించి నిరుపేదలను గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని వెల్లడించారు. అంతకుముందు ఆత్మకూరు తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశమైన ఆయన సర్వే నిర్వహణపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీ వరకు నాలుగు అంశాలపై అధికారులు నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు, రైతులు సహకరించాలన్నారు. . మూలమల్లలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు సర్వేకు గైర్హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ చాంద్‌పాషా, ప్రత్యేక అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎంపీడీవో శ్రీరాంరెడ్డి, కమిషనర్ శశిధర్, ఎంఈవో బాలరాజు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### లబ్ధిదారుల ఎంపికకే కమిటీలు

వనపర్తి టౌన్, జనవరి 17 : ఇందిరమ్మ పథకంలో అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామ, మున్సిపల్ వార్డు కమిటీలు కీలకపాత్ర పోషిస్తాయని కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీలో చైర్మన్‌గా సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి వ్యవహరిస్తారని, ఇద్దరు మహిళాల సంఘాల సభ్యులు, ముగ్గురు గ్రామ ప్రజలు అందులో ఒకరు బీసీ , మరొకరు ఎస్సీ లేదా ఎస్టీ నుంచి సభ్యులుగా ఉంటారని పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా ఉంటారని పేర్కొన్నారు. మున్సిపల్ వార్డుల్లో కౌన్సిల్ లేదా ప్రత్యేక అధికారి చైర్మన్‌గా ఉండి ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు వార్డు ప్రజలు అందులో ఒకరు బీసీ, మరొకరు ఎస్సీ లేదా ఎస్టీ కేటగిరి నుంచి సభ్యులుగా ఉంటారని, వార్డు ఆఫీసర్ కన్వీనర్‌గా ఉండాలన్నారు. గ్రామ కమిటీలు అర్హులైన లబ్ధిదారులతో జాబితాను తీర్మానం చేసి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు పంపించాల్సి ఉంటుందని, ఈ కమిటీలు జనవరి 21 నుంచి 24వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల తుది జాబితా రూపొందిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### సర్వేలో తప్పులు నమోదు చేస్తే చర్యలు

అమరచింత, జనవరి 17: ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేసేందుకు అర్హులను ఎంపిక కోసం రెవెన్యూ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇంటింటి సర్వేలో తప్పులు జరిగి ప్రజలకు నష్టం కలిగితే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. శుక్రవారం ఆయన అమరచింత తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సర్వేపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం పట్టణంలోని తొమ్మిదో వార్డులో ఇంటింటి తిరుగుతూ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు అధికారులకు సర్వేపై తగు సూచనలు చేశారు. ఇంటింటి సర్వేలో ప్రజల నుంచి వివరాలను సేకరించేటప్పుడు ఒకటికి రెండు సార్లు అడిగి తెలుసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌కుమార్, తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో అరవింద్, ఎంపీవో నర్సింహయ్య, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నదీబ్, పలువురు వార్డు అధికారులు తదితరులు ఉన్నారు.

## పురుగుల మందుతాగి వ్యక్తి మృతి

మానవపాడు, జనవరి 17 : పురుగుల మందుతాగి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. మండలంలోని కొర్విపాడు గ్రామానికి చెందిన తెలుగుభీముడు (34) కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్నాడు. ఈ నెల16న సాయంత్రం 6గంటల సమయంలో తుంగభద్రా నది సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి పురుగుల మందు తాగాడనే సమాచారం రావడంతో వెళ్లి పరిశీలించారు. గ్రామానికి చెందిన తెలుగు భీముడుగా గుర్తించామన్నారు. చికిత్స నిమిత్తం కర్నూల్‌కు తరలించగా అర్ధరాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గట్టు, జనవరి 17 : ఆరగిద్ద శివారులో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు గురువారం రాత్రి పట్టుకున్నారు. గ్రామ శివారులో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా అటువైపుగా ఇసుక ట్రాక్టర్ వచ్చింది. తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేవని తేలింది. దీంతో ట్రాక్టర్ ఓనర్ రంగన్నపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత

అలంపూర్ చౌరస్తా, జనవరి 17 : అక్రమంగా రేషన్‌బియ్యాన్ని కర్నూల్ జిల్లాకు తరలిస్తుండగా శుక్రవారం ఉండవల్లి పోలీసులు పట్టుకున్న ఘటనా చోటు చేసుకున్నది. ఏఎస్సై సుబ్బారెడ్డి కథనం మేరకు.. ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామంలోని కళావతి వెంచర్ దగ్గర కర్నూల్‌కు చెందిన ఆటోడ్రైవర్ జనార్దన్ ఆటోలో (ఏపీ21వైటీ 6698) వాహనంలో అక్రమంగా రేషన్‌బియ్యం వేసుకుని కర్నూల్‌కు వెళ్తుండగా పోలీసులు తనిఖీ చేయగా ఆటోలో 2.5క్వింటాళ్ల రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఆటోడ్రైవర్ జనార్దన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

## రేషన్‌కార్డుల్లో అవకతవకలు

అలంపూర్ చౌరస్తా, జనవరి 17 : రేషన్‌కార్డులో అవకతవకలు జరిగాయని చిన్న ఆముదాలపాడు గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శుక్రవారం ఉండవల్లిలో మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ఇచ్చిన రేషన్‌కార్డు దరఖాస్తులను అధికారులు ఇంటింటి తిరగకుండా పంచాయతీ కార్యాలయాల్లో కూర్చొని రేషన్‌కార్డు పేర్లను ఎక్కించారన్నారు. దీంతో అర్హులైన పేర్లను తొలగించి అనర్హులైన వారి పేర్లను ఎక్కించారన్నారు. తిరిగి మళ్లీ గ్రామాల్లో పూర్తి స్థాయిలో సర్వే చేయించి అర్హులైన వారి పేర్లపై రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. దీంతో సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ ఈ విషయాన్ని పై అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## మైనర్లను పనిలో పెట్టుకోవద్దు

వడ్డేపల్లి, జనవరి 17 : బాలకార్మిక వ్యవస్థ నిర్మూళన జరగాలంటే మైనర్లను పనిలో పెట్టుకోకూడదని, బడిబయట పిల్లలు బడికి పోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ అన్నారు. తనగల గ్రామంలో శుక్రవారం గ్రామంలో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీపీయూ సురేశ్, 1098 సిబ్బంది లక్ష్మి, కానిస్టేబుల్ మనోహర్, అశోక్, మద్దిలేటి పాల్గొన్నారు.

## వరి నారుమడిని నాశనం చేసిన దుండగలు

అయిజ, జనవరి 17 : వరి నారుమడిని గుర్తుతెలియని దుండగులు నాశనం చేసిన ఘటనా మండలంలోని ఉప్పల గ్రామంలో చోటు చేసుకున్నది. ఉప్పలకు చెందిన రైతు ప్రహ్లాదరెడ్డి వరి నారుమడి సాగు చేశారు. సాగుచేసిన వరిమడికి గుర్తు తెలియని రసాయనిక మందు పిచికారీ చేయడంతో వరి నారుమడి ఎండిపోయింది. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో రైతు ఫిర్యాదు చేశారు. దీంతో వ్యవసాయ అధికారి జనార్దన్, పోలీసులతో కలిసి వరిమడిని పరిశీలించారు. గుర్తుతెలియని దుండగులు రసాయనిక మందు పిచికారీ చేసినట్లు తెలుస్తోందని, ఈ విషయమై డీఏవో సక్రియానాయక్ దృష్టికి తీసుకెళ్లామని ఏవో తెలిపారు. దుండగులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ జయన్న, ఏఈవో, రైతులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు రికవరీ

మల్దకల్, జనవరి 17 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో గత డిసెంబర్‌లో పోగొట్టుకున్న 6 సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్సై నందికర్ తెలిపారు. వీటిని శుక్రవారం పీఎస్‌లో యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. పోగొట్టుకున్న వారి ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రికవరీ చేసి యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.

# సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గోపాల్‌పేట, జనవరి 17 : ప్రభుత్వ సంక్షేమ పథకాల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే సర్వేను శుక్రవారం ఆయన మండలంలో తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన రైతు కుటుంబాలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చేందుకు జీపీఎస్ జియో ట్యాగింగ్ యాప్ ద్వారా లే అవుట్ ప్లాట్లు, ఇరిగేషన్, రోడ్డు కోసం సేకరించిన భూములు, ఇప్పటికీ ఇండ్లు నిర్మించుకున్న స్థలాలు, పారిశ్రామిక స్థలాలను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఉపాధిహామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12వేల ఆర్థిక సాయం అందించేందుకు నిజమైన లబ్ధిదారులను గుర్తించేందకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యే విధంగా ఇప్పటికే రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను సూపర్ చెక్ చేసి ఎవరైనా అనర్హులు ఉంటే గుర్తించి జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల జారీ కోసం ఇప్పటికే సిద్ధం చేసిన జాబితాను మరోసారి ఇంటికి వెళ్లి వాస్తవికతను పరిశీలించాలని ఆదేశించారు.ఆయన వెంట తాసీల్దార్ తిలక్‌కుమార్ రెడ్డి, ఎంపీడీవో శంకర్ నాయక్ ఉన్నారు.



గోపాల్‌పేటలో సంక్షేమ పథకాల సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

### సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

రేవల్లి, జనవరి 17 : రేవల్లి మండలకేంద్రంతో పాటు కేశంపేట, ఏదుల మండలకేంద్రంలో సంక్షేమ పథకాల సర్వేను శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించనున్నట్లు ఆయన తెలిపారు. సర్వే మొత్తం ఈనెల 20వతేదీ లోగా పూర్తి చేయాలని, సర్వే ఆధారంగా రూపొందించిన జాబితాను జనవరి 21నుంచి 24 వరకు జరిగే గ్రామ సభల్లో పెట్టి తీర్మానం చేసి లబ్ధిదారుల తుది జాబితా సిద్ధం చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆయన వెంట తాసీల్దార్ లక్ష్మీదేవి, ఆర్ఐ శంకర్ ఉన్నారు.

## హ్యాండ్ బాల్ జట్టు కోచ్‌గా ఉమాశంకర్



ఉమాశంకర్

పెబ్బేరు, జనవరి 17 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా హ్యాండ్ బాల్ జట్టు కోచ్‌గా పెబ్బేరు మండలం కంచిరావుపల్లికి చెందిన ఉమాశంకర్ ఎంపికయ్యారు. ఈనెల 18 నుంచి 21వతేదీ వరకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లా జట్టుకు ఆయన శిక్షణ ఇవ్వనున్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకే అందాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, జనవరి 17 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హత ఉన్న లబ్ధిదారులకు వర్తించే విధంగా సర్వే పకడ్బందీగా చేయాలన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, తాసీల్దార్లు, ఎంపీవోలు, వ్యవసాయ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో చాలా మంది అద్దె ఇండ్లలో ఉన్నట్లు దరఖాస్తుల్లో పేర్కొన్నారని అలాగే మున్సిపాలిటీల్లో సైతం 45శాతం పైగా అద్దె ఇండ్లలో ఉన్నట్లు చూపిస్తున్నారని అందుకని దరఖాస్తులను ఒకటికి రెండుసార్లు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. డీపీవో గోవింద్‌నాయక్, జెడ్పీ సీఈవో యాదయ్య, డీపీవో సురేశ్, సివిల్ సప్లయి డీఈ హౌసింగ్, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు కాన్ఫరెన్స్‌లో తదితరులు ఉన్నారు.

## పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

అయిజ, జనవరి 17 : పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలింది. దీంతో మంచినీరు రోడ్డుపాలైంది. తాసీల్దార్ కార్యాలయం సమీపంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్ శుక్రవారం పగిలి మంచినీరు రోడ్డుపై వృథాగా ప్రవహించింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ వాటర్ సిబ్బంది నీటి సరఫరాను నిలిపివేశారు. శనివారం పైప్‌లైన్‌కు మరమ్మతు చేపట్టి నీటిసరఫరాకు చర్యలు తీసుకుంటామని ఏఈ రాజశేఖర్ తెలిపారు.

## ఆలయ ఆహ్వాన పత్రిక విడుదల

కొత్తకోట, జనవరి17: కొత్తకోట పట్టణంలో భవానీ శంకర ఆలయంలో ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే ప్రతిష్ఠాపనోత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికలు, కరపత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ సుకేసిని విశ్వేశ్వర్ శుక్రవారం విడుదల చేశారు. 8వ తేదీన కలశ పూజ, 9న నవగ్రహ పునఃప్రతిష్ఠ, 10న ధ్వజ స్తంభ ప్రతిష్ఠ ఉంటుందని, అలాగే ఆరోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మఠం సదాశివయ్య, ఆలయ కమిటీ సభ్యులు పొగాకు రాఘవేంద్రప్రసాద్, బీఆర్‌ఎస్ మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, మాజీ జెడ్పీ వైస్‌చెర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, ఇతర పార్టీల నాయకులు పాపయ్యగారి చంద్రశేఖర్, పల్లెపాగు ప్రశాంత్, దాబా శ్రీనివాస్‌రెడ్డి, వనపర్తి శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు, హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు.

# సాగుకు యోగ్యం కాని భూములు గుర్తించాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

మల్దకల్, జనవరి 17: సాగుకు యోగ్యం కాని భూములను పకడ్బందీగా గుర్తించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ అధికారులు, పంచాయతి కార్యదర్శులతో శుక్రవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలోని డాటాను సేకరించి గ్రామ పంచాయతిలో ఉండే లేఅవుట్స్, కోళ్ల ఫాంలు, రోడ్డు, ఆలయ స్థలాలు గుర్తించి రెవెన్యూ భూసేకరణ నియమాలు అనుసరించి ఒక్క రైతుకు కూడా నష్టం వాటిల్లకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, తాసీల్దార్ జుబేర్, ఏవో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలను ఆదరించాలి

- బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అంగడి బస్వరాజు

గట్టు, జనవరి 17 : గ్రామీణ క్రీడలను ఆదరించాలని బీఆర్‌ఎస్ నాయకుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు అంగడి బస్వరాజు కోరారు. మండలంలోని పెంచికలపాడులో చౌడేశ్వరి జాతర సందర్భంగా బుధవారం సందెరాళ్లు ఎత్తే పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగడి బస్వరాజు మాట్లాడుతూ పండుగలు, జాతరలు, సందర్భంగా మండల కేంద్రాలు, పల్లెల్లో క్రీడలను నిర్వహిస్తుండడం శుభపరిణామన్నారు. యువకులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ప్రాణేశ్, రమేశ్, గోవిందు, లంకప్ప, లక్ష్మన్న, తిమ్మప్ప, రంగస్వామి పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న అంగడి బస్వరాజు



# ఉత్సాహంగా బండలాగుడు పోటీలు



వావిలాలలో బండలాగుతున్న వృషభరాజములు

ఇటిక్యాల, జనవరి 17 : వావిలాల గ్రామంలోని శివాంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం న్యూకేటగిరి, సీనియర్ కేటగిరి విభాగాల్లో బండలాగుడు పోటీలను నిర్వహించారు. న్యూ కేటగిరి విభాగంలో 13జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. వీటిలో వడ్డెమాన్ సుధాకర్‌రెడ్డి, అలాగే రేమట గిడ్డయ్యనాయుడు ఎడ్లజతలు 4,264 ఫీట్ల దూరం లాగి సంయుక్తంగా ప్రథమ బహుమతి రూ.50 వేలు గెలుపొందాయి. అలాగే మంగంపేటకు చెందిన వీరాంజనేయులు ఎడ్లజత 4,010 ఫీట్ల దూరం లాగి ద్వితీయ బహుమతి రూ.40వేలు, అలాగే శనగపల్లె గ్రామానికి చెందిన చక్రవర్తిగౌడ్, ప్యాపిలి శ్రీనివాస్ ఎద్దుల జతలు 3,770 ఫీట్ల దూరం లాగి సంయుక్తంగా రూ.30వేల బహుమతిని గెలుచుకొన్నాయి. నాలుగో బహుమతిని సతీశ్‌కుమార్‌రెడ్డి పచ్చర్ల ఎద్దుల జత 3,752 ఫీట్ల దూరం లాగి రూ. 20వేల గెలుపొందగా ఐదో బహుమతిని భీంపురం వెంకట్‌రెడ్డి, మేడికొండ గ్రామం సద్దామ్‌హుస్సేన్ ఎద్దుల జతలు సంయుక్తంగా రూ.10వేలను గెలుచుకొన్నాయి. సీనియర్ కేటగిరి విభాగంలో పీఆర్‌పల్లె గ్రామానికి చెందిన నాగయ్య ఎద్దుల జత 3,000 ఫీట్ల దూరం లాగి రూ.60వేల ప్రథమ బహుమతిని అలాగే దిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన అఖిలేశ్‌రెడ్డి ఎద్దులజత 2,893 ఫీట్లదూరం లాగి ద్వితీయ రూ.50వేల బహుమతిని గెలుపొందారు. గార్లదిన్నె గ్రామానికి చెందిన రామాంజనేయుల ఎద్దుల జత 2,744 ఫీట్ల దూరం లాగి రూ.40 వేల తృతీయ బహుమతిని గెలుచుకొన్నాయి. మేడిమాకుల పల్లె గ్రామానికి చెందిన తోట తిరుపాల్ ఎద్దులజత 2,703 ఫీట్ల దూరం లాగి నాలుగో బహుమతి రూ.30వేలను గెలుచుకొన్నాయి. జిల్లెల గొటికెనాగిరెడ్డి ఎద్దుల జత 2,700.9 ఫీట్ల దూరం లాగి ఐదో బహుమతి రూ.20వేలను గెలుచుకోగా కాడాల గుడెం చిన్నారెడ్డి ఎద్దుల జత 2,700 ఫీట్ల దూరం లాగి ఆరో బహుమతి రూ.10వేలను గెలుచుకున్నది. బహుమతులను శివాంజనేయ దేవస్థానం తరపున గ్రామ పెద్దలు బహుమతులను ప్రదానం చేశారు.

## 14 ఏండ్ల లోపు పిల్లలు బడిలో ఉండాలి

ఖిల్లాఘణపురం, జనవరి 17 : 6 నుంచి 14 ఏండ్ల లోపు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ఎంఈవో జయశంకర్ అన్నారు. మండలంలోని సోలీపూర్ గ్రామంలో శుక్రవారం బడి బయటి పిల్లల సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ సర్వేలో భాగంగా గ్రామంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం.నందిని పాఠశాలకు చాలా రోజుల నుంచి రాకపోవడంతో ఆమె ఇంటి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి, ఒప్పించి పాఠశాలకు వచ్చేలా అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ రాములు, గ్రామస్తులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు, డీసీఎం అసోసియేషన్ సభ్యులకు అవగాహన

వనపర్తి టౌన్, జనవరి 17 : జిల్లా కేంద్రంలోని లారీ, డీసీఎం అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లకు శుక్రవారం జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని మోటార్ వెహికిల్ చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం డ్రైవింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లకు ప్రశంసాపత్రాలను డీటీవో అందించారు. కార్యక్రమంలో ఏఎంయూఐ జె సైదులు, ట్రాఫిక్ ఎస్సై సురేంద్ర, ఎస్సైలు హరిప్రసాద్, జలందర్‌రెడ్డి పాల్గొన్నారు.